వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి :120 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | అక్టోబర్ 2024 | వెల : రూ 10/-


## కాశ్మీర్‌లో కాంగ్రెస్ హవా



- నేషనల్ కాన్ఫరెన్స్‌కు 42 సీట్లు..కాంగ్రెస్‌కు 6
- ఒమర్ సిఎంగా ఏర్పడనున్న కొత్త ప్రభుత్వం



**శ్రీనగర్,**
జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో జమ్మూ అండ్ కశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి మెజారిటీ మార్క్‌ను దాటి అధికార పీఠాన్ని ఖాయం చేసుకుంది. ఏకైక పెద్ద పార్టీగా

-మిగతా 3లో

## హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్

- ముచ్చటగా మూడోసారి హర్యానాలో ప్రభుత్వం
- 90 స్థానాల్లో 48 సీట్లు సాధించి సంపూర్ణ ఆధిక్యం
- మరోమారు విపక్షపాత్రకు పరిమితమైన కాంగ్రెస్



**చండీఘర్,**
హర్యానాలో ముచ్చటగా మూడోసారి బీజేపీ విజయం సాధించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ ఎవరు ఊహించని విధంగా కాషాయ పార్టీ హ్యాట్రిక్ కొట్టింది. హర్యానాలోని మొత్తం

-మిగతా 3లో



## 10న ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ

- భారీగా ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం
- ఫైర్ వర్క్స్, లేజర్‌షోలతో ఆకట్టుకునేలా ఏర్పాట్లు
- అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్**
హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై దాదాపు పదివేల మంది మహిళలతో ఈనెల 10 వతేదీన సద్దుల బతుకమ్మ ఉత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలియచేశారు. 10వ తేదీన నిర్వహించే సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్ల పై నేడు సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల కార్యదర్శులు, పోలీస్ అధికారులు హాజరైన ఈ సమావేశంలో సి.ఎస్. మాట్లాడుతూ, 10వ తేదీ సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగాగల అమరవీరుల స్మారక కేంద్రం నుండి వేలాది మంది మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా ట్యాంక్ బండ్ పైకి చేరుకుంటారని, వీరితోపాటు వందలాది మంది కళాకారులు

-మిగతా 3 లో



## నేడు ఎల్బీ స్టేడియంలో మెగా డిఎస్సీ వేడుక

### సీఎం చేతుల మిదగా

నేడు పట్టాల పంపిణీ

**హైదరాబాద్,**
ఎల్బీ స్టేడియంలో బుధవారం డీఎస్సీ కొలువుల పండగ జరగునుంది. డిఎస్సీ అర్హ పొందిన వారికి సీఎం రేవంత్ రెడ్డి నియాక పత్రాలు అందచేయనున్నారు. ఎంపికైన అభ్యర్థులకి డీఎస్సీ ఉత్తర్వులు ఇవ్వనున్నారు. ఈ కారణంగా.. ఎల్బీ స్టేడియం వైపుగా వచ్చే వారికి ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

-మిగతా 3 లో

## ఈ ఫలితాలు బీజేపీ కి ప్రత్యేకం

- హర్యానా ప్రజలు, కార్యకర్తల కృషి అమోఘం
- ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తాం
- కాశ్మీర్ ప్రజలకు కూడా కృతజ్ఞతలు
- కాంగ్రెస్ రాజకీయాలపై మోడీ ఘాటు విమర్శలు



**న్యూఢిల్లీ,**
హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ కి స్పష్టమైన మెజారిటీ ఇచ్చినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీఆ రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తామని మరోసారి భరోసా ఇచ్చారు. మంగళవారం వెలువడిన హర్యానా ఎన్నికల ఫలితాల్లో బీజేపీ 48 సీట్లు కైవసం చేసుకుని మెజారిటీకి అవసరమైన

-మిగతా 3 లో

-మిగతా



## నాంపల్లి కోర్టులో నాగార్జున వాగ్మూలం

- మంత్రి సురేఖపై చర్య తీసుకోవాలని వినతి

**హైదరాబాద్,** తన కుటుంబంతో పాటు, కుమారుడు నాగచైతన్య-సమంత విడాకుల వ్యవహారంపై మంత్రి కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారని సినీ నటుడు నాగార్జున నాంపల్లి కోర్టుకు తెలిపారు. రాజకీయ విమర్శల్లో భాగంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ నాగార్జున, నాగచైతన్య, సమంతల పేర్లను ప్రస్తావించారు. ఈ వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర దుమారం రేపింది.

-మిగతా 3 లో




## విజయవాడ హైవేపై రద్దీ తొలగిస్తాం

- పాత రహదారి పునరుద్ధరణకు కృషి
- బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ హామీ

**హైదరాబాద్,**
విజయవాడ జాతీయ రహదారిపైన ఉన్న ట్రాఫిక్‌ను అదిగమించేందుకు పోచంపల్లి- మన్సూరాబాద్ వరకు ఉన్న పాత రోడ్డు తెరిపించే బాధ్యత నాదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆయన మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డితో కలిసి క్రీడా అధికారులు శ్రీ సాయినగర్‌కాలనీ వద్ద మూసివేసిన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా

-మిగతా 3 లో

## త్వరలో విద్యుత్ శాఖలో ఖాళీల భర్తీ



- యధావిధిగా ప్రమోషన్లు కల్పిస్తున్నాం
- లైన్‌మెన్లు సరిగా పనిచేసి మన్నన పొందాలి
- విద్యుత్ సమస్యలు, ఫిర్యాదుల కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్
- ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటి సిఎం భట్టి సమీక్ష

**ఖమ్మం,**
విద్యుత్ శాఖ నుంచి త్వరలో భారీ నోటిఫికేషన్ రాబోతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆయన ఖమ్మం కలెక్టరేట్‌లో విద్యుత్ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. ఖాళీగా ఉన్న అన్ని పోస్టులనూ భర్తీ చేస్తామని ప్రకటించారు. విద్యుత్ శాఖలో ప్రమోషన్లు లేక అధికారులు

-మిగతా 3 లో




## ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులో వివక్ష

- ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీలకు అన్యాయం
- జీతాలు ఇవ్వలేక యాజమాన్యాలు ఆందోళన
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్,**
ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా, సుమారు 13 లక్షల మంది విద్యార్థుల జీవితాలను కాంగ్రెస్ ప్రభుత్వం అగమ్యగోచరంగా మార్చింది అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల జరుగుతున్న ఇబ్బందులను హరీశ్‌రావుకు

-మిగతా 3 లో

# అగ్నికి ఆజ్యం

**ఇజ్రాయిల్‌కు అమెరికా సాయం 1790కోట్లు !**
**అంతర్జాతీయ నివేదిక వెల్లడి**




వాషింగ్టన్ :
గాజాలో దాడులను ఆరంభించిన తర్వాత ఇజ్రాయిల్‌కు 1790కోట్ల డాలర్ల మేరకు మిలటరీ సాయం అందించినట్లు బ్రౌన్ యూనివర్శిటీ విడుదల చేసిన కొత్త నివేదిక పేర్కొంది. యుద్ధ వ్యయాల ప్రాజెక్టు పేరుతో ఈ నివేదికను మంగళవారం విడుదల చేశారు. గాజాలో దాడులకు ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా పలు నగరాల్లో ప్రదర్శనలు, కొవొత్తుల ర్యాలీలు, నిరసనలు జరుగుతున్న నేపథ్యంలో ఈ నివేదిక వెలువడింది. పైగా ఆ ప్రాంతంలో అమెరికా మిలటరీ కార్యకలాపాలకు అదనంగా మరో 4860కోట్ల డాలర్లు ఖర్చు పెట్టారని పరిశోధకులు తమ నివేదికలో తెలిపారు. గాజా, లెబనాన్‌ల్లో ఇజ్రాయిల్ దాడులకు మద్దతుగా అమెరికా ఎంత మొత్తం ఖర్చు పెట్టిందో వెల్లడించే అంచనాల్లో ఈ నివేదిక ఒకటిగా వుంది. అయితే పైన పేర్కొన్న సాయం కూడా పాక్షికమేనని పూర్తి స్థాయి సాయం వివరాలను దాచిపెట్టడానికి బైడెన్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పరిశోధకులు పేర్కొన్నారు. గాజాలో 138మంది జర్నలిస్టుల మృతి గతేడాది కాలంలో గాజాలో ఇజ్రాయిల్ పాల్పడిన దాడుల్లో 138మంది జర్నలిస్టులు మరణించారని అంతర్జాతీయ జర్నలిస్టుల సమాఖ్య (ఐఎఫ్‌జె) పేర్కొంది. వీరిలో 127మంది పాలస్తీనియన్ జర్నలి స్టులు కాగా, ఐదుగురు లెబనాన్, నలుగురు ఇజ్రాయిల్, ఒకరు సిరియాకు చెందిన వారు. ఇజ్రాయిల్ ఆర్మీ వీరిని లక్ష్యంగా చేసుకుందని తెలిపింది. కాగా 32 మాసాల పాటు సాగిన ఉక్రెయిన్ యుద్ధంలో 18మంది జర్నలిస్టులు చనిపోయారు. ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు అనే ఒకే ఒక వ్యక్తి నడుపుతున్న ప్రభుత్వం వల్లనే గాజా, లెబనాన్‌లో యుద్ధాలు జరుగుతున్నాయని పేర్కొంది

## హెచ్‌సీఏలో రూ.3.8 కోట్ల మేర అక్రమాలు

**ముగిసిన అజహరుద్దీన్ ఇడి విచారణ**



హైదరాబాద్,
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ మాజీ ఎంపీ మహమ్మద్ అజహరుద్దీన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణ ముగిసింది. దాదాపు 10గంటల పాటు ఆయన్ను ఈడీ అధికారులు విచారించారు. హెచ్‌సీఏలో రూ.3.8 కోట్ల మేర అక్రమాలపై ఆయన్ను ప్రశ్నించినట్లు సమాచారం. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ' హెచ్‌సీఏ కేసులో ఈడీ విచారణకు పిలిచింది. ఈడీ అధికారులకు సహకరించాను. నాపై పెట్టిన కేసులన్నీ అక్రమ కేసులే. కుట్రపూరితంగా నాపైఅక్రమ కేసులు పెట్టారని తెలిపారు. హెచ్‌సీఏలో జరిగిన ఆర్థిక అవకతవకల వ్యవహారంలో ఇటీవల ఈడీ ఆయనకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియానికి సంబంధించి జనరేటర్లు, అగ్నిమాపక వాహనాలు, ఇతర సామగ్రి కొనుగోళ్లకు సంబంధించి అవకతవకలు జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో అజహర్‌కు ఈడీ నోటీసులు ఇచ్చి విచారణకు రావాలని ఆదేశించగా.. మంగళవారం హైదరాబాద్‌లోని ఆ సంస్థ కార్యాలయానికి వెళ్లారు.

## సచివాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**హరైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**



హైదరాబాద్,
డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలకు మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉద్యోగ సంఘాల నాయకులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ వేడుకలలో సి.ఎస్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి వాణి ప్రసాద్ ఉద్యోగస్తులతో కలసి బతుకమ్మ ఆడారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను సచివాలయ ప్రాంగణంలో నిర్వహించడం పట్ల సి.ఎస్ ఆనందం వ్యక్త పరిచారు. ఈ బతుకమ్మ ఉత్సవాలలో సచివాలయంలోని ఉన్నతాధికారుల నుండి అన్ని స్థాయిల్లోని మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులు అంతా ఒక చోట చేరి ఆటపాటలతో సంబరాలు చేశారు.

# లోక్‌సభ ఎన్నికల పరాభవంతో అప్రమత్తం

**సోషల్ ఇంజనీరింగ్‌పై భారీగా దృష్టి**
**ప్రభుత్వ వ్యతిరేకతపై సానుకూల చర్యలు**
**హ్యాట్రిక్ విజయం సాధించడంలో బిజెపి సక్సెస్**



**న్యూఢిల్లీ,** లోక్‌సభ ఎన్నికల్లో తగిలిన షాక్ నుంచి హరియాణాలో భాజపా వేగంగా పుంజుకొంది. సామాజిక ఇంజినీరింగ్ నుంచి ఎన్నికల వ్యూహాల వరకు అన్నింటికి పదును పెట్టింది. మోదీ-షా ద్వయం అన్నీ తామై రాష్ట్రంలో పార్టీని నడిపించారు. ఫలితంగా ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తల్లకిందులు చేస్తూ హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసింది. పార్లమెంట్ ఎన్నికల్లో హరియాణాలో సీట్లు తగ్గడంతో భాజపా అప్రమత్తమైంది. దీనిని ఉపేక్షిస్తే.. రాష్ట్రం చేజారే ప్రమాదం ఉందని భావించింది. అభ్యర్థుల ఎంపిక నుంచి కుల సమీకరణల వరకు కసరత్తు చేసింది. ముఖ్యంగా జాతీయ స్థాయి నేతలతోకాకుండా.. రాష్ట్ర స్థాయిలోనే భాజపా ఈ పోరాటం చేయడం విశేషం. ప్రీపోల్స్, పోస్ట్ పోల్ సర్వేలు ప్రభుత్వ వ్యతిరేకత బలంగా ఉందని కోడై కూసినా.. ప్రజలు మాత్రం కమలదళానికే పట్టం కట్టారు. భాజపా సోషల్ ఇంజినీరింగ్ కూడా బలంగానే పనిచేసిందనే ప్రచారం జరిగింది. రాష్ట్రంలో జాట్ వర్గం కాంగ్రెస్ ఛత్రం కింద ఏకమవుతోందని భాజపా గ్రహించింది. దీనికి రెజ్లర్ల ఆందోళన కూడా తోడవడంతో బలమైన ఓబీసీ వర్గాన్ని తమ వైపునకు తిప్పుకొనేందుకు నాయబ్‌సింగ్ సైనీకి అధికార పగ్గాలు అందించింది. దీంతో ఆ రాష్ట్రంలో జాట్ వర్సెస్ ఇతరులు అన్న పోరాటంలో పైచేయి సాధించింది. దీనికి తోడు దళితుల్లో బలమైన జాటవ్‌లు కాంగ్రెస్ పక్షం వహించగా.. వారిలో మిగిలిన కులాలు భాజపా వైపు మళ్లాయి. అగ్రకులాలు, పంజాబీలపై భాజపా ఎక్కువగా ఆధారపడింది. ఈక్రమంలో లోక్‌సభ ఎన్నికల్లో నష్టంతో వెంటనే తేరుకొని.. పార్టీ రాష్ట్ర పగ్గాలను బ్రాహ్మణవర్గానికి చెందిన మోహన్‌లాల్ బదోలికి అప్పగించింది. రాష్ట్రంలో ఈ వర్గం ఓట్లు 7.5శాతం ఉంటాయి. 11 సీట్లను ఈ వర్గానికి కేటాయించింది. సాధారణంగా రాష్ట్రంలోని అగ్రకులాలు, పంజాబీల్లో ఎక్కువ కుటుంబాలు దేశ విభజన తర్వాత వలసవచ్చి స్థిరపడ్డవే. వీరు గ్రాండ్ ట్రంక్‌రోడ్ మార్గంలోని అర్బన్ నియోజకవర్గాల్లో అధికంగా ఉంటారు. 2014, 2019 ఎన్నికల్లో వీరే భాజపాకు మద్దతుగా నిలిచారు. మరోవైపు కాంగ్రెస్ జాట్-దళిత్ కూటమి ఏర్పాటుచేసింది. భాజపా యాంటీ జాట్ కూటమితో హస్తం పార్టీ దూకుడు తగ్గించాల్సి వచ్చింది. ముఖ్యంగా జాట్ వర్గానికి చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిగా ప్రకటిస్తే.. అర్బన్ ఓట్లను కోల్పోవచ్చనే ఆందోళన చెందింది. దీంతో సీఎం అభ్యర్థి పేరు ప్రకటనను వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. ఈ ఏడాది ప్రారంభంలో జేజేపీ హఠాత్తుగా మద్దతు ఉపసంహరించిన సమయంలో పార్టీ అధికారం చేజారకుండా కాపాడుకోగలగడం ఎన్నికల్లో కలిసొచ్చింది. మహిళలు కేంద్రంగా భాజపా ఎన్నికల ప్రచారం సాగింది. ఫలితంగా అతివల్లో ఆ పార్టీపై కొంత సానుకూలత ఉంది. రైతు ఆందోళన వల్ల వచ్చిన ప్రతికూల ఇమేజీ నుంచి బయటపడటానికి ఈ ఏడాది ఆగస్టులో 24 పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని నిర్ణయించింది. ఓ రకంగా ప్రభుత్వ వ్యతిరేకతను తగ్గించిందనే చెప్పాలి. ఈసారి నిరుద్యోగ సమస్యను తగ్గించడానికి 10 ఇండస్ట్రియల్ కారిడార్లను రాష్ట్రానికి తీసుకొస్తామన్న హామీ యువతపై పనిచేసింది. వీటిద్వారా 50,000 ఉద్యోగాలు ఇస్తామని పార్టీ పేర్కొంది. అగ్నివీర్‌ల అంశం రాష్ట్రంలో కమలం పార్టీని చాలాకాలం ఇబ్బందిపెట్టింది. దీనికి చెక్‌పెడుతూ.. వారికి 10శాతం రిజర్వేషన్లు ఇస్తామనడంతోపాటు.. బ్యాంకు రుణాల మంజూరు సరళతరం చేస్తామన్న హామీ పని చేసింది. నీరజ్ స్వర్ణపతకం సాధించిన తర్వాత ఆ రాష్ట్రంలో స్పోర్ట్స్ కల్చర్‌ను భాజపా సర్కారు బాగా ప్రోత్సహించిందన్న పేరు కూడా యువతలో మంచి ఇమేజీని తీసుకొచ్చింది. టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీం టాప్స్ వంటి అంశాలు కలిసొచ్చాయి. తాజాగా తాము తిరిగి ప్రభుత్వంలోకి వస్తే 'ఒలింపిక్ నర్సరీ'లను ఏర్పాటుచేస్తామని ఆ పార్టీ పేర్కొంది. అసలే ప్రభుత్వ ఉద్యోగాల్లో అవినీతి తీవ్రంగా ఉందని యువత మథనపడుతుంటే.. ప్రతీ 50 ఓట్లకు ఓ ఉద్యోగాన్ని ఇస్తామంటూ కాంగ్రెస్ నేతలు కొందరు ప్రచారం చేశారు. సిఫార్సుల ఆధారంగా కొలువులంటూ చేసిన ప్రచారం ప్రతిభావంతులైన యువతను భయపెట్టింది. దీనిని భాజపా బలంగా ఓట్ల రూపంలో మలుచుకొంది. మేవార్‌లో కొంతకాలం క్రితం జరిగిన అల్లర్లతో కొన్ని వర్గాల ఓటర్లు భాజపాకు అనుకూలంగా మారారు. ఎన్నికల్లో భారీ ఎత్తున పాల్గొని ఓటు వేయడం కమలానికి కలసివచ్చింది.

# రోడ్డు భద్రతపై యునిసెఫ్ సహకారం


**-సారథి ఈ వాహన పోర్టల్‌లో చేరుతున్నాం**
**స్క్రాప్ పాలసీ అధ్యనంతో ఇక్కడా అమలు**
**ప్రమాదాల నివారణకు కఠినంగా ట్రాఫిక్ రూల్స్**
**రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**



హైదరాబాద్
రవాణా శాఖలో రెండు మూడు సంస్కరణలు తీసుకువస్తున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మోటారు వాహన చట్టంలో భాగంగా దేశంలో 28 రాష్ట్రాలు ఇప్పటికే సారథి వాహన్ పోర్టల్ అమలు చేస్తున్నాయన్నారు. ఇంటర్ స్టేట్ రిలేషన్స్‌కు ఇబ్బంది వస్తుండడంతో క్షేత్ర స్థాయిలో ఆర్టీవో డీటీవోలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ కూడా సారథి ఈ వాహన పోర్టల్‌లో చేరుతున్నట్లు చెప్పారు. జీవో 28 ద్వారా ఇది అమలు చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో, దేశంలో వాహనాలకు సంబంధించి 15 సంవత్సరాలు మనం వాడే వాహనాలు , 8 సంవత్సరాలు ప్రైవేట్ వాహనాలు స్క్రాపింగ్ పాలసీ తీసుకురావడం జరిగిందన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో అమలవుతున్న పాలసీలు అధ్యయనం చేసి ఇక్కడ అమలు చేసే దానిపై జీవో తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు. వాహనాల చెకింగ్‌కు సరైన విధానం అమలు జరగడం లేదని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్ తీసుకొస్తున్నామన్నారు. ఒక్కో సెంటర్‌కు రూ.8 కోట్లు ఖర్చు అవుతుందని... రాష్ట్రంలో 32 సెంటర్లు తీసుకొస్తున్నామని తెలిపారు. దేశ వ్యాప్తంగా సంవత్సరానికి లక్షా 60 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో కూడా రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక నిబంధనలు తీసుకొస్తున్నామన్నారు. రోడ్డు భద్రతపై యునిసెఫ్ సహకారం తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి పాఠశాలలో రోడ్డు సేఫ్టీపై అవగాహన కలిస్తున్నామని చెప్పారు. వచ్చే నెలలో రోడ్డు సేఫ్టీ మంత్ ఉందని.. సిగ్నల్, జీబ్రా క్రాసింగ్ తదితర అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి నియమ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇప్పటి వరకు 8 వేల లైసెన్స్2లు రద్దు చేయబడ్డాయన్నారు. 'ప్రాణంపోతుంది.. ప్రాణం నుంచి రక్షించుకోవడానికి సుప్రీం కోర్టు నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటున్నాం.. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే డ్రైవింగ్ లైసెన్స్ పొందే అవకాశం ఉండదు. వాహనాలు కొనుక్కున్నా... వారి పేరు మీద నమోదు చేసుకునే అవకాశం ఉండదు. ప్రాణ నష్టాన్ని అవేర్నెస్ క్రియేట్ చేయడం చిన్న పిల్లల స్థాయి నుంచి ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చర్యలు తీసుకోవాలి. ర్యాష్ డ్రైవింగ్ చేయకుండా చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ వాహనాలు, ఆర్టీసీ బస్సులు, టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ వాహనాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. కొత్తగా 113 మంది వెహికిల్ ఇన్స్పెక్టర్లు నియామకాలు పూర్తి చేసుకొని విధుల్లోకి రాబోతున్నారు.. వారిని మరింతగా ఉపయోగించుకుంటాం. ఆర్టీసీలో ఎంవీఐ రూల్స్ అమలు అవుతున్నాయి. ఎక్కడ ఇబ్బంది లేదు. జీహెచ్‌ఎంసీలో ఉన్న వాహనాలు అయినా ఏదైనా రూల్స్ పాటించాల్సిందే. ప్రభుత్వ వాహనాలకు కూడా నిబంధనలు వర్తిస్తాయి.. ఇరు రాష్ట్రాలకు సంబంధించిన రవాణా శాఖ అంశాలు ఇరు రాష్ట్రాల అధికారులు చర్చిస్తారు. టీఎస్ నుంచి టీజీకి మారినప్పుడు.. టీఎస్ వాహనాలు మళ్లీ టీజీగా మారుతాయని చెప్పలేదు. కొత్త వాహనాలు టీజీగా వస్తున్నాయి. నిబంధనలు ఉల్లఘించి వాహనాలు లైసెన్స్ రద్దు అయితే వాళ్ళు వాహనాలు కొనడానికి ఉండదు.. వాహనాలు నడపడానికి ఉండదు. మా డిపార్ట్‌మెంట్ నుంచే కాకుండా యూనిసెఫ్ వారితో కూడా అవగాహన కల్పిస్తున్నాం' అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# పండుగ పూట పస్తులేనా..

**-కాంగ్రెస్ పాలన గాడి తప్పింది :**
**ఎమ్మెల్యే హరీశ్‌రావు**



సిద్దిపేట
పోలీసులకు, ఆశ, అంగన్‌వాడీలు, మున్సిపల్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం నెల నెలా జీతాలు ఇవ్వక పండుగ పూట కూడా వారిని పస్తులు ఉంచుతోందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఆశాలు, అంగన్‌వాడీలు, పార్ట్ టైం లెక్చరర్లు పండుగ పూట పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఒకటో తేదీన జీతాలివ్వడం ఆచరణలో జరగడం లేదన్నారు. పోలీసులకు పది నెలలకు సంబంధించిన సరెండర్ లీవ్ డబ్బులు ఇవ్వలేదని, హౌంగార్డ్ జీతాలు ఆలస్యంగా ఇస్తున్నారని ఆరోపించారు. మహిళలు ఘనంగా చేసుకోవాల్సిన బతుకమ్మ పండుగను ఆర్థిక ఇబ్బందులతో చేసుకోలేకపోతున్నారన్నారు. మూసీ సుందరీకరణకు లక్ష యాభై వేల కోట్లు ఖర్చు చేస్తానన్న సీఎం, వృద్ధులకు, వితంతువులకు పింఛన్లు ఇవ్వడం లేదని, వారి ఉసురు పోసుకుంటున్నారని విమర్శించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు మార్చి నెల నుంచి బిల్లులు రాక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. గత దసరా పండగ సమయంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రచారం చేసిన యువత ఆలోచించాలని, ఇప్పుడు ఆ పార్టీ చేస్తున్న మోసాలను వివరించాలని కోరారు. నిరుద్యోగ భృతి ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. పదవీకాలం ముగిసిన ప్రజాప్రతినిధుల జీతాలు ఇవ్వలేదని, కాంగ్రెస్ పాలనలో పంచాయతీ సెక్రటరీలు అప్పుల పాలయ్యారని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని, బియ్యం ధరలకు రెక్కలొచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం ఆగమై లక్షల మంది వ్యాపారులు రోడ్డున పడ్డారని చెప్పారు. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ గ్యారంటీ అంటే గోల్డెన్ గ్యారంటీ అన్నారని, అది గోల్‌మాల్, గోబెల్స్ గ్యారంటీ అని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు రాష్ట్ర ప్రజలకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజనర్సు తదితరులు ఉన్నారు.

# కాశ్మీర్‌లో కాంగ్రెస్ హవా

(మొదటి తరువాయి)

నేషనల్ కాన్ఫరెన్స్ 42 సీట్లు కైవసం చేసుకోగా, భాగస్వామ్య కాంగ్రెస్ పార్టీ 6 సీట్లు, మరో భాగస్వామ్య పార్టీ సీపీఎం ఒక స్థానాన్ని గెలుచుకున్నాయి. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 48 సీట్ల మ్యాజిక్ ఫిగర్‌ను కూటమి దక్కించుకుంది. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చతికిలపడిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఈ ఎన్నికల్లో తిరిగి పూర్తి స్థాయిలో తమ సత్తాను చాటుకుంది. ఎన్‌సీ పార్టీ సొంతంగా 42 సీట్లు గెలుచుకోవడం, ఒమర్ రెండోసారి ముఖ్యమంత్రి కావడానికి మార్గం సుగమమైంది. 2009 నుంచి 2015 వరకూ ఆయన గతంలో ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఈసారి ఎన్నికల్లో బుద్గాం, గందర్‌బల్ నియోజకవర్గాల నుంచి ఒమర్ పోటీ చేయగా, రెండింట్లోనూ ఆయన విజయం సాధించారు. ఎన్‌సీ భాగస్వామ్య పార్టీ అయిన కాంగ్రెస్ అంచనాలకు అనుగుణంగా ఫలితాలను రాబట్టలేకపోయింది. కేవంల 6 నియోజకవర్గాల్లో గెలిచింది. బీజేపీ 29 సీట్లు గెలుచుకుని జమ్మూకశ్మీర్‌లో రెండవ అతిపెద్ద పార్టీగా నిలిచింది. జమ్మూకశ్మీర్‌లో బీజేపి ఇన్ని సీట్లు గెలుచుకోవడం కూడా రికార్డే. 2014లో 28 సీట్లు గెలిచి ఏకైక పెద్ద పార్టీగా నిలిచిన మెహబూబా ముఫ్తీ సారథ్యంలోని పీడీపీకి ఈసారి గట్టి దెబ్బ పడింది. కేవలం 3 సీట్లకే పరిమితమైంది. కుప్వారా, ట్రాల్, పుల్వామాలో పీడీపీ గెలిచింది. దోడా అసెంబ్లీ నియోజకవర్గంలో 'ఆమ్ ఆద్మీ పార్టీ' గెలిచి జమ్మూకశ్మీర్‌లో ఖాతా తెరిచింది. ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు కూడా గెలుపొందారు. జమ్మూకశ్మీర్‌లో ఓట్ షేర్ పరంగా బీజేపీ అతిపెద్ద పార్టీగా నిలిచినట్టు ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్ ప్రకటించింది. 25.64 ఓటింగ్ శాతాన్ని బీజేపీ దక్కించుకోగా, జేకేఎన్‌సీ 23.43 శాతంతో రెండో స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ 11.97 ఓటింగ్ షేర్ దక్కించుకోగా, జేకేపీడీపీకి 8.87 శాతం ఓటింగ్ షేర్ వచ్చింది. బారాముల్లా, గుల్‌మార్గ్, సోనావరి, కర్నాహ్, ట్రెహ్‌గావ్, లోలబ్, సోపోర్, ఉరి, బనిహాల్, గందెర్బల్, బుద్గాం, నౌషెరా, మెంధార్, పహల్గావ్, రాంబాన్, లాల్ చౌక్, హబ్బకడల్, హజ్రత్బల్, అనంత్ నాగ్ వెస్ట్, శ్రీగువ్వారా-బిజ్‌బెహర తదితర సీట్లు జేకేఎన్‌సీ గెలుచుకుంది. కాంగ్రెస్ పార్టీ బండిపొర, సెంట్రల్ షా÷-టలెంగ్, దూరు, అనంతనాగ్, రాజౌరి, వాగూర-క్రీరి సీట్లలో గెలుపొందింది. బీజేపీ గెలిచిన సీట్లపై రియాసి, ఉదంపూర్ ఈస్ట్, ఉదంపూర్ వెస్ట్, చెనాని, బసోహ్లి, సాంబ, జమ్మూ ఈస్ట్ , జమ్మూవెస్ట్, నగ్రోట, కిష్త్వార్, జమ్మూ నార్త్, అక్నూర్, జస్రోటా, దోడా వెస్ట్, శ్రీ మాతా వైష్ణో దేవి తదితర నియోజకవర్గాలు ఉన్నాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు మించి తమకు సీట్లు వచ్చినట్టు ఫలితాల అనంతరం ఒమర్ అబ్దుల్లా ప్రకటించుకోగా, ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడతారని ఎన్‌సీ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా ప్రకటించారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించేందుకు తమ కూటమి నిరంతర పోరాటం సాగిస్తుందని చెప్పారు.

# ఈ ఫలితాలు బీజేపీకి ప్రత్యేకం

(మొదటి తరువాయి)

46 సీట్లను సునాయాసంగా దాటింది. దీంతో పార్టీ శ్రేణుల్లో సంబరాలు వెల్లవెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో హర్యానా ప్రజలకు సామాజిక మాధ్యమంలో వరుస పోస్టుల్లో మోదీ కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ జనతా పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఇవ్వడం ద్వారా హర్యానా ప్రజలు మరోసారి తమ సత్తాను చాటుకున్నందుకు కృతజ్ఞతలు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకంజ వేసే ప్రసక్తి లేదని భరోసా ఇస్తున్నాను అని మోదీ ట్వీట్ చేశారు. మరో ట్వీట్‌లో ఇంతటి ఘన విజయానికి అంకితభావంతో అవిశ్రాంతంగా కృషి చేసిన పార్టీ కార్యకర్తలందరికి ఆయన అభినందలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధి ఎజెండాను కార్యకర్తలు ఇంటింటికి తీసుకువెళ్లడం కూడా పార్టీ విజయానికి ఒక కారణమని ప్రశంసించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాల సరళిని హరియాణా ఎన్నికలు తారుమారు చేశాయి. ఈ ఫలితాలు భాజపాను మరోసారి అధికార పీఠమెక్కించాయి. వరసగా మూడోసారి కాషాయ పార్టీ సాధించిన విజయంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి, సుపరిపాలన రాజకీయాలు గెలిచాయని వ్యాఖ్యానించారు. ప్రజల ఆకాంక్షలను



నెరవేర్చేందుకు భాజపా ఎలాంటి అవకాశాన్ని వదిలేయదన్నారు. హరియాణాలో సుపరిపాలన విజయం సాధించింది. అభివృద్ధి, సుపరిపాలన రాజకీయాలు గెలిచాయి. మూడోసారి కూడా భాజపాను గెలిపించిన హరియాణా ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త ఎంతో శ్రమించారు. దీని ఫలితంగానే కాషాయ పార్టీ మరోసారి నెగ్గింది. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు భాజపా ఎలాంటి అవకాశాన్ని వదిలి పెట్టదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఫలితాలపై స్పందించిన ప్రధాని.. ఎన్సీకి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యాలయంలో విజయోత్సవ సభలో మోడీ మాట్లాడారు. కాంగ్రెస్ తీరును ఏకి పారేశారు. జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఈ ఎన్నికలు ఎంతో ప్రత్యేకమైనవి. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జరిగిన ఈ ఎన్నికల్లో అత్యధిక ఓటింగ్ శాతం నమోదైంది. ప్రజాస్వామ్యంపై ప్రజలకున్న నమ్మకాన్ని తెలియజేస్తున్నాయి. ఇక్కడి ఎన్నికల్లో విజయం సాధించిన ఎన్సీకి నా అభినందనలు. కేంద్రపాలిత ప్రాంతంలో భాజపా పని తీరు పట్ల గర్వపడుతున్నా. జమ్మూకశ్మీర్ సంక్షేమం కోసం కృషి చేస్తాం' అని ప్రధాని హామీ ఇచ్చారు.కాగా.. జమ్మూకశ్మీర్‌లో అధికార పీఠం నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమికి సొంతమైంది. ఎన్సీ ఇప్పటివరకు 42 స్థానాలను గెలుచుకోగా.. కాంగ్రెస్ 6 సీట్లను సొంతం చేసుకొంది. 29 చోట్ల భాజపా గెలుపొందింది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారి జరిగిన ఎన్నికల్లో భాజపా పని తీరుపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. పార్టీ కోసం శ్రమించిన కార్యకర్తల కృషిని కొనియాడారు.

# త్వరలో విద్యుత్ శాఖలో ఖాళీల భరీ

(మొదటి తరువాయి)

ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చామని వివరించారు. ఎక్కడ కూడా విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్లు వేలాడి ఉండకూడదన్నర అధికారులు సీరియస్‌గా తీసుకుని మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం ఎంత చర్యలు తీసుకున్నా క్షేత్రస్థాయిలో లైన్ మెన్ల ప్రవర్తన సరిగా లేకపోతే చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇంధన శాఖలో పనిచేసే ఉద్యోగుల పిల్లల చదువుల విషయంలో కొత్త స్కీమ్ తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదన్నారు. కరెంట్ ట్రిప్ కాకుండా అవసరం మేరకు ట్రాన్స్ ఫార్మర్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. విద్యుత్ సమస్యలు, ఫిర్యాదుల కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉన్నదని, దానిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి దసరా రోజున భూమిపూజ చేయబోతున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవన నిర్మాణాలకు ప్రత్యేక డిజైన్లు తయారు చేయించినట్లు ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి విద్యాబోధన, క్రీడలు, సినిమా థియేటర్, ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం సహా పలు వసతులతో భవనాల నిర్మాణం జరగబోతోందని డిప్యూటీ సీఎం చెప్పారు. ఇకపై ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యాప్రమాణాలు ఉంటాయని ఉపముఖ్యమంత్రి తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యున్నత ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో విద్యా బోధన ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ఈ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీల పిల్లలందరూ చదువుకుంటారని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సంబంధించి పెండింగ్ బిల్లులు రూ.114కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఇకపై పిల్లల కాస్మోటిక్ ఛార్జీలను ఏ నెలకు ఆనెలే అందజేస్తామని స్పష్టం చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పూర్తిస్థాయిలో విడుదల చేశామని, ఇకపై అందరికీ ప్రతి నెలా జీతాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్ ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లు అన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. దసరా కంటే ముందే అన్ని రకాల పెండింగ్ బిల్లులు విడుదల చేయబోతున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. మరోవైపు దసరా సందర్భంగా రైతులకు ఆయన శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో అడిగిన రైతుకల్లా ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ పోల్స్ ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు భట్టి వెల్లడించారు. కావాల్సిన రైతులు 1912కు ఫోన్ చేసి సమస్యపై ఫిర్యాదు చేయాలని కోరారు. బీఆర్ఎస్ నేతలు రాజకీయ లబ్ది కోసం మూసీ ప్రక్షాళనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి లాంటి వాళ్లు పదేళ్లపాటు అబద్దాలు చెప్పిచెప్పి తమ లాగే అందరూ ఉంటారని అనుకుంటున్నారు. మూసీపై క్యాబినెట్‌లో చర్చించే నిర్ణయం తీసుకున్నారా? అని జగదీశ్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, చర్చ లేకుండా ఇంత పెద్ద నిర్ణయం ఎలా తీసుకుంటామని భట్టి మండిపడ్డారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులో వివక్ష

(మొదటి తరువాయి)

తెలంగాణ ప్రయివేటు డిగ్రీ, పీజీ కాలేజేస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు వివరించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం మూలంగా.. టీసీ, ఇతర సర్టిఫికెట్లు యాజమాన్యాలు ఇవ్వడం లేదు. దీని వల్ల విద్యార్థులు విద్యా సంవత్సరం కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. దీనివల్ల విద్యార్థులతో పాటు, తల్లిదండ్రులు, కాలేజీ యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక, మానసిక ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నదని హరీశ్‌రావు మండిపడ్డారు. విద్యా వ్యవస్థ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి ఇంతకు మించిన ఉదాహరణ లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 19 వేల కోట్లను ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం విడుదల చేయడం జరిగింది. ప్రతి ఏడాది సగటున క్రమం తప్పకుండా రెండు వేల కోట్లు విడుదల చేసిందని, కరోనా వంటి సంక్షోభ సమయంలోనూ ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికి కేవలం విద్యార్థుల భవిష్యత్తును, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల్లో ఒక్క రూపాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా విద్య పట్ల తమకున్న ప్రాధాన్యాన్ని చాటి చెబుతుందని హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. దసరా, దీపావళి వేళ సిబ్బందికి జీతాలు కూడా చెల్లించలేక పోతున్నామని అసోసియేషన్ సభ్యులు వివరించారు. సిబ్బంది నుండి తమపై విపరీతమైన ఒత్తిడి వస్తున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భవనాల అ÷-దదెలు చెల్లించలేక, తెచ్చిన అప్పులు వడ్డీలు కట్టలేక, కొత్త అప్పులు దొరక్క కళాశాలల నిర్వహణ భారంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బకాయిలు చెల్లించేలా ప్రభుత్వాన్ని నిలదీస్తాం..ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. 13 లక్షల విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్

(మొదటి తరువాయి)

90 అసెంబ్లీ స్థానాలకుగానూ 48 సీట్ల విజయ ఢంకా మోగించి ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్ 46 సీట్ల మార్క్‌ను క్రాస్ చేసింది. తద్వారా మరోసారి హర్యానా గడ్డపై బీజేపీ జెండా రెపరెపలాడనుంది. కాగా, ఎన్నికల కౌంటింగ్ మొదట్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగా బీజేపీ వెనుకంజలో ఉండగా.. కాంగ్రెస్ భారీ అధిక్యం సాధించింది. దీంతో ఎగ్జిట్ పోల్స్ అంచనాల మేరకు కాంగ్రెస్ పార్టీ హర్యానాలో విజయం సాధించడం ఖాయమని అంతా ఫిక్స్ అయారు. ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం వద్ద హస్తం పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చుతూ, సీట్లు పంపుకుంటూ ఏకంగా సంబురాలు చేసుకున్నారు. కానీ ఆ ఆనందం కాంగ్రెస్ కార్యకర్తలకు ఎంతో సేపు నిలువలేదు. మూడు, నాలుగు రౌండ్ల కౌంటింగ్ నుండి బీజేపీ తన సత్తా చాటింది. వరుస రౌండ్లలో అధిక్యం సాధిస్తూ జెడ్ దూసుకొచ్చింది. అప్పటి వరకు మొదటి స్థానంలో కొనసాగిన కాంగ్రెస్ బీజేపీ దెబ్బకు రెండో స్థానానికి పరిమితం అయ్యింది. అక్కడ నుండి ఇక కాంగ్రెస్ పార్టీ బీజేపీని బీట్ చేయలేక సెకండ్ ప్లేస్?లోనే నిలిచిపోయింది.

## నేడు ఎల్బీ స్టేడియంలో మెగా డిఎస్సీ వేడుక

(మొదటి తరువాయి)

ఏఆర్ పెట్రోల్ బంక్ జంక్షన్ నుంచి బీజేఆర్ విగ్రహం వైపు వచ్చే ట్రాఫిక్‌ని ఏఆర్ వద్ద డైవర్ట్ చేసి నాంపల్లి రైల్వే స్టేషన్ వైపు మళ్ళించనున్నారు. బషీర్‌బాగ్ నుంచి ఏఆర్ జంక్షన్ వైపు వచ్చే ట్రాఫిక్‌ని పెట్రోల్ బంక్, బీజేఆర్ విగ్రహం వద్ద , అబిడ్స్, నాంపల్లి స్టేషన్ రోడ్డు వైపు డైవర్ట్ చేయనున్నారు. రవీంద్ర భారతి నుంచి బీజేఆర్ విగ్రహం వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులను ఏఆర్ వద్ద మళ్లించనున్నట్లు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ వెల్లడించింది. ఎల్బీ స్టేడియం వైపు వెళ్లే నగరవాసులు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 12న దసరా పండుగ కావడంతో హైదరాబాద్ నుంచి సద్దుల బతుకమ్మ, దసరా పండుగులకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా టీజీఎస్ఆర్టీసీ కూడా అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ పండుగలకు రాష్ట్రవ్యాప్తంగా 6304 ప్రత్యేక బస్సులను నడుపుతోంది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఎల్బీనగర్ ఆరాంఘర్, కూకట్ పల్లి, గచ్చిబౌలి, బోయిన్ పల్లి, జగద్గిరిగుట్ట, సుచిత్ర, ఐఎస్ సదన్, బోరబండ, శంషాబాద్‌లలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది.

## నాంపల్లి కోర్టులో నాగార్జున వాగ్మూలం

(మొదటి తరువాయి)

ఈ క్రమంలో నాగార్జున మంత్రిపై నాంపల్లి కోర్టులో క్రిమినల్ పరువునష్టం దావా వేశారు. ఆమె తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార వ్యాఖ్యలు చేశారని, ఆమెపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు. పిటిషన్ విచారణకు స్వీకరించిన న్యాయస్థానం తమ ఎదుట హాజరై వాంగ్మూలం ఇవ్వాల్సిందిగా నాగార్జునకు తెలిపింది. దీంతో ఆయన తన సతీమణి అమల, కుమారుడు నాగచైతన్యతో కలిసి నాంపల్లి కోర్టు ఎదుట హాజరయ్యారు. ఎందుకు పిటిషన్ దాఖలు చేశారని నాగార్జునను న్యాయస్థానం ప్రశ్నించింది. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల వల్ల తమ కుటుంబ పరువు మర్యాదలకు భంగం వాటిల్లిందని ఆయన కోర్టుకు వాంగ్మూలం ఇచ్చారు. రాజకీయ దురుద్దేశంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేశారని, అన్ని టెలివిజన్ ఛానళు ,, పత్రికల్లో ఆ వ్యాఖ్యలు వచ్చాయని తెలిపారు. అసత్య ఆరోపణలు చేసిన ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టుకు విన్నవించారు. నాగార్జున ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను కోర్టు రికార్డు చేసింది. మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యల నేపథ్యంలో ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ నాగార్జున నాంపల్లి కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. 2017లో నా కుమారుడు నాగచైతన్య, సమంత... వివాహ బంధం ద్వారా ఒక్కటయ్యారు. వ్యక్తిగత కారణాలతో 2021లో విడిపోయి ఇద్దరూ గౌరవప్రదంగా జీవిస్తున్నారు. దశాబ్దాలుగా పేరు ప్రఖ్యాతులను కాపాడుకుంటూ వస్తున్న మా కుటుంబంపై మంత్రి సురేఖ రాజకీయ దురుద్దేశంతో నిరాధార వ్యాఖ్యలు చేశారు. వాటివల్ల మా కుటుంబంపై ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లాయి. నిజానిజాలు తెలుసుకోకుండా పరువుకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేసిన ఆమెపై చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు.

## 10న ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ

(మొదటి తరువాయి)

తమ కళారూపాలతో ర్యాలీగా వస్తారని వివరించారు. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసే వేదిక వద్ద జరిగే ఈ బతుకమ్మ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు హాజరవుతారని అన్నారు. ఈ సందర్భంగా, బుద్ధ విగ్రహం, సంజీవయ్య పార్క్ లనుండి ప్రత్యేకంగా ఫైర్ వర్క్స్, లేజర్ షో ల ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. ఈ బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని పండగ శోభ వచ్చేలా నగరంలోని 150 ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఏర్పాటు చేయడమే కాకుండా పలు జంక్షన్ల కేంద్రాల వద్ద విధ్యుత్ దీపాలతో అలంకరించినట్లు తెలిపారు. నగరంలోని అన్ని ప్రధాన కార్యాలయాలను కూడా విద్యుత్ దీపాలతో అలంకరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ట్యాంక్ బండ్ పై బతుకమ్మ ఆడేందుకు సమీపంలోని వాడలు, కాలనీలు, బస్తీల నుండి పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశమున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## విజయవాడ హైవేపై రద్దీ తొలగిస్తాం

(మొదటి తరువాయి)


కార్పొరేటర్ గతంలో ఉన్న పాత రోడ్డు మ్యాపును ఈటలకు చూపించారు.రోడ్డును మూసి వేయడం వల్ల కలుగుతున్న ఇబ్బందులను, ట్రాఫిక్ సమస్యలను ఎంపీకి వివరించారు. దాదాపు వంద సంవత్సరాలుగా ఉన్న రోడ్డును కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ (క్రిడా) ఏర్పాటుతో అధికారులు రోడ్డుకు అడ్డంగా గోడను కట్టి మూసివేశారని తెలిపారు. ప్రజలకు కలుగుతున్న అసౌకర్యంపై దాదాపు 30 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామని నర్సింహారెడ్డి ఎంపీకి వివరించారు. అయినా అధికారులు స్పందించడం లేదని అన్నారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. నగరానికి దూరాన్ని తగ్గించేదిగా ఉన్న మన్సూరాబాద్- పోచంపల్లి రోడ్డును కేంద్ర ప్రభుత్వంతో చర్చించి తెరిపించడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని అన్నా రు. ఈ రోడ్డును తెరిపించడం వల్ల విజయవాడ జాతీయ రహదారిపైన ట్రాఫిక్ తగ్గుతుందన్నారు. ఫోన్‌లో ఫారెస్టు అధికారులతో మాట్లాడారు. పాత రోడ్డును వదిలి రోడ్డుకు ఇరువైపుల గోడ ఏర్పాటు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ రవీందర్‌రెడ్డితో పాటు పలువురు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్ గౌడ్

-జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆగం రెడ్డి
-మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మంజె మల్లేశం



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



ప్రజా స్వేచ్ఛ/చేర్యాల:
సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ఐనపుర్ గ్రామానికి చెందిన మేరుగు శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా చేర్యాల పట్టణానికి చెందిన,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుర్మ ఆగం రెడ్డి, చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వీరన్నపేట గ్రామానికి చెందిన మంజె మల్లేశం నియమితులయ్యారు. టి పిసిసి ఆదేశం మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి నియామకపు ఉత్తర్వుల పత్రాలను జారీ చేశారు. మంగళవారం జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేతులమిదుగా శ్రీనివాస్ గౌడ్,ఆగం రెడ్డి, మల్లేశం లు నియమకపత్రాలను అందుకున్నారు. నియమకంపై పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించడం తో మరింత బాధ్యత పెరిగిందని వారు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్న వారిని గుర్తించి నియమించడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ బలోపేతానికి శక్తి వంచనతో,అహర్నిశలుగా ఎల్ల వేళలా కృషి చేస్తానని వారు పేర్కొన్నారు. బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి, జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి , తమ నియమకానికి సహకరించిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు శ్రీనివాస్ గౌడ్, ఆగం రెడ్డి, మల్లేశం కృతజ్ఞతలు తెలిపారు.

**-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు.**

## గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ చైర్మన్ గా నియమితులైన చిలుక మధుసూదన్ రెడ్డి



ప్రజా స్వేచ్ఛ/
గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ చైర్మన్ గా నియమితులైన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి గారిని మంగళవారం ఉదయం టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య పెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట అధ్యక్షులు శ్రీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తన ఇంటికి అల్పాహార విందు కి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ పెద్దలు శ్రీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా గారు నూతన చైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి గారిని ప్రత్యేకంగా సన్మానించి జ్ఞాపిక ను అందచేయడం జరిగింది.

## ఆడపిల్లలు ఇంటితోపాటు దేశానికి వెలుగు



వనపర్తి అక్టోబర్ 8 ప్రజా స్వేచ్ఛ/
ఆడపిల్లలకు ఇంటితో పాటు దేశానికే వెలుగు ఇస్తారని జెండర్ స్పెషలిస్ట్ లు శ్రీ వాణి, సలోమి లు అన్నారు. వనపర్తి జిల్లా ఆసుపత్రిలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవ వారోత్సవాలను నిర్వహించారు. బాలికలు మహిళల రక్షణ కోసం ఏర్పాటైన చట్టాలను ఈ సందర్భంగా వివరించారు, అదేవిధంగా సమాజంలో మహిళలకు ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ విద్యార్థులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ కన్వెన్షన్ కూల్చినందుకే కోర్టుకు వెళ్లారు...

- నాగార్జున విషయాలన్నీ బయటకు తీస్తున్నాం: కొండా సురేఖ లాయర్
-కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శ
-నాగార్జునపై చేసిన వ్యాఖ్యలను కొండా సురేఖ వెనక్కి తీసుకున్నారని వెల్లడి
-ఆర్టీఐ ద్వారా నాగార్జున విషయాలు బయటకు లాగుతున్నామన్న లాయర్





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ/
ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను కూల్చివేసినందుకు నాగార్జున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని, ఆయనపై కూడా తాము పరువునష్టం దావా వేస్తామని కొండా సురేఖ తరపు న్యాయవాది తెలిపారు. అఫైర్ల గురించి కేటీఆర్, కేసీఆర్‌కు బాగా తెలుసునని వ్యాఖ్యానించారు. నాంపల్లి కోర్టు ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కొండా సురేఖ మెదక్ ఇంఛార్జ్ మంత్రిగా ఉన్న సమయంలో బీజేపీ ఎంపీ రఘునందన్ రావు గౌరవసూచకంగా ఆమె మెడలో నూలు వస్త్రాన్ని కప్పారని, కానీ దీనిని బీఆర్ఎస్ సోషల్ మీడియా అనుచితంగా చూపించిందన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో ఎన్నో విషయాలు వెలుగు చూశాయన్నారు. నాగచైతన్య, సమంత విషయంలో నాగార్జున గురించి మాట్లాడిన కొండా సురేఖ ఆ తర్వాత తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నారని గుర్తు చేశారు. బీసీ మంత్రి కొండా సురేఖపై, ప్రభుత్వంపై బురదజల్లే ఉద్దేశంతో నాగార్జున పరువునష్టం దావా వేశారని ఆరోపించారు. నాగార్జున వేసిన కేసులో ఏమీలేదన్నారు. నాగార్జున విషయాలను బయటకు తీస్తున్నాం నాగార్జున వేసిన పరువునష్టం దావా కేసులో వాదనలు విన్న కోర్టు విచారణను రేపటికి వాయిదా వేసిందన్నారు. టీపీసీసీ లీగల్ సెల్ పక్షాన తాము నాగార్జునకు సంబంధించిన అన్ని విషయాలను ఆర్టీఐ ద్వారా బయటకు తీస్తున్నామన్నారు. ఆ తర్వాత నాగార్జునపై తాము పరువునష్టం కేసు వేస్తామన్నారు.

### నాంపల్లి కోర్టుకు హాజరైన నాగార్జున, నాగచైతన్య, అమల

నాంపల్లి కోర్టుకు నటుడు అక్కినేని నాగార్జున, నాగచైతన్య, అమల హాజరయ్యారు. మంత్రి కొండా సురేఖపై వేసిన పరువు నష్టం దావాపై నాగార్జున నేరుగా తన స్టేట్‌మెంట్ ఇవ్వనున్నారు. ఇంతకుముందు ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా.. ఫిర్యాదుదారులు ప్రత్యక్షంగా కోర్టుకు రావాలని జడ్జి ఆదేశించడంతో.. నాగార్జున నేడు న్యాయస్థానం ఎదుట హాజరయ్యారు.**-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు.**

## దసరా వేళ.. సామాన్యుడు ఉక్కిరి బిక్కిరి

ప్రజా స్వేచ్ఛ/
దసరా పండగ వేళ.. పాఠశాలలు సెలవులు ఇచ్చేశారు. దీంతో పిల్లలకు ఏదైనా పిండి వంట చేద్దామంటే.. ఆ పరిస్థితులు అయితే ప్రస్తుతం లేవని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పప్పులు ఉప్పులు రేట్లు ఆకాశాన్నంటుతున్నాయని వారు పేర్కొంటున్నారు. ఇక వంట నూనెల ధరలు సైతం భారీగా పెరిగి సలసల కాగుతున్నాయంటున్నారు. పోనిలే కూరగాయలు తీసుకు వద్దామని బజారుకు సంచి తీసుకు వెళ్తితే కిలో టమాట ధర రూ. 100. బీర, వంకాయి, బెండా, బంగాళ దుంప తదితర కాయగూరల ధరలు సైతం అదే రేంజ్‌లో ఉన్నాయని పెదవి విరుస్తున్నారు. రూ. 500 కాగితం తీసుకుని కూరగాయల మార్కెట్‌కు వెళ్లితే.. పట్టుమని మూడు రకాలు కాయగూరలు రావడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇవే కాదు.. ఉల్లి, వెల్లుల్లి, అల్లం ధరలు సైతం ఇదే తరహాలో కొనసాగుతున్నాయని వారు వివరిస్తున్నారు. ఇక దసరా పండగ వేళ.. ఒక్క పచ్చి మిర్చి ధర మాత్రమే తగ్గిందని వారు చమత్కరిస్తున్నారు. కేజీ పచ్చి మిర్చి ధర రూ.30 లేదా రూ.40 మాత్రమే ఉందని వారు వివరిస్తున్నారు. అయితే పచ్చి మిర్చితో ఏ వంటకం చేసుకోలేని పరిస్థితి అయితే నెలకొందని వారు వివరిస్తున్నారు. ఏ వంట వండుకుని తినాలన్నా.. కచ్చితంగా నూనె అవసరమని వారు స్పష్టం చేస్తున్నారు. లీటర్ నూనె ప్యాకెట్ ధర భారీగా పెరిగిందని చెబుతున్నారు. ఈ తరహాలో పప్పులు, ఉప్పులు, నూనెలు ధరలు మండిపోతుంటే.. పేదలు, నిరూపేదలు, మధ్యతరగతి జీవులు బతికేది ఎట్లా అని వారు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఈ ఏడాది దసరా అయితే వచ్చింది.. కానీ తమకు పండగ మాత్రం రాలేదని వారు క్లియర్ కట్‌గా స్పష్టం చేస్తున్నారు. అన్ని రకాల వంట నూనెలు నిన్న మొన్నటి వరకు తక్కువగానే ఉండేవన్నారు. కానీ నేడు వాటి ధరలు ఒక్కసారిగా పెరిగి పోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక పండగ వేళ.. సొంత ఊర్లకు వెళ్దామన్నా.. బస్సులు, రైళ్లలో రిజర్వేషన్లు నిండుకున్నాయని వారు పేర్కొంటున్నారు. దీంతో ప్రైవేట్ బస్సులను ఆశ్రయిస్తే.. మాత్రం తమకు వీర బాదుడు తప్పదని వారు స్పష్టం చేస్తున్నారు.




అయినా ఎన్నికలు అయిపోయాయి.. రాజకీయ పార్టీలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. దీంతో తమతో ఇంకా ఈ ప్రభుత్వాలకు ఏం పని అని మధ్య తరగతి జీవులు ఓ విధమైన నిర్వేదంతో ప్రశ్నిస్తున్నారు. ఉచిత పథకాల పేరుతో కొందరికి ఏదో ఒకటి తాయిలంగా ఇచ్చి.. నిత్యవసర వస్తువుల ధరలు భారీగా పెంచడం ద్వారా తమ నడ్డి విరుస్తున్నారంటూ సగటు జీవి ఆవేదనతో కూడిన ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు..

కేపి గల్ఫ్ మృతుల ఎక్స్ గ్రేషియా చెల్లింపుకు రూ.10 కోట్ల 60 లక్షలు కేటాయింపు గల్ఫ్ జీవో ప్రతులను విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా దేశ చరిత్రలోనే ప్రథమం గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు మార్గదర్శకాల జీవో ప్రతులను బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సచివాలయంలో టీపీసీసీ ఎన్నారై సెల్ నేతలు డా.బిఎం వినోద్ కుమార్,మంద భీంరెడ్డి, చెన్నమనేని శ్రీనివాస్ రావ్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై అధికారి ఇ.చిట్టిబాబు ఉన్నారు. గల్ఫ్ మృతుల వారసులకు ఎక్స్ గ్రేషియా (మృతధన సహాయం) చెల్లింపుకు ప్రభుత్వం రూ.10 కోట్ల 60 లక్షలు కేటాయించిందని, జిల్లా కలెక్టర్ల ద్వారా చెల్లింపులు చేస్తామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ అంబాసిడర్ డా.బిఎం వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన గల్ఫ్ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేసిందని అన్నారు. మంత్రి పొన్నం చొరవ తీసుకొని గల్ఫ్ సంక్షేమ జీవోల విడుదలకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు ఏ రాష్ట్రంలో లేదని,ఇది దేశ చరిత్రలోనే ప్రథమం అని డా. వినోద్ అన్నారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 2023 డిసెంబర్ 7 తర్వాత మృతి చెందిన గల్ఫ్ కార్మికుల వారసులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రూ.5 లక్షల మృతధన సహాయం కోసం దరఖాస్తు చేరుకోవాలని టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి కోరారు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవడానికి కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి గల్ఫ్ సంఘాలు,గల్ఫ్ కార్మికులు, గల్ఫ్ జెఏసి పక్షాన భీంరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. టీపీసీసీ ఎన్నారై సెల్ బృందం సాధారణ పరిపాలన శాఖ (జిఏడి - ఎన్నారై) ప్రభుత్వ కార్యదర్శి యం. రఘునందన్ రావు,జిఏడి ఎన్నారై ప్రోటోకాల్ విభాగం జాయింట్ సెక్రెటరీ డా.ఎస్.హరీష్,ఎన్నారై అధికారులు బిబిఆర్ కార్తీక్,ఇ.చిట్టిబాబు,రూప లను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కలిసి అభినందనలు తెలిపారు.

**-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు.**

## లక్ష్మి వెంకటేశ్వర స్వామి అలంకరణలో అమ్మవారి దర్శనం



ప్రజా స్వేచ్ఛ/ అచ్చంపేట అక్టోబర్ 8
శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 8వ రోజు అమ్మవారు లక్ష్మి వెంకటేశ్వర స్వామి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. 11 లక్షల రూపాయలతో అలంకరించి, దేవాలయంలో కుంకుమార్చన అనంతరం హెూమం నిర్వహించారు. ఉత్సవాల్లో 8వ రోజు వెంకటేశ్వర స్వామికి చక్రస్నానం నిర్వహించారు. సాయంత్రం ఏడుగంటలకు సహస్ర దీపాలంకరణతో వెంకటేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగినాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొరివి చంద్రశేఖర్ దంపతులు, పాపిశెట్టి బాలరాజు దంపతులు, కామిశెట్టిశ్రీనివాసులు దంపతులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## శరన్నవరాత్రి ఉత్సవాలలో

# పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి 8, ప్రజా స్వేచ్ఛ/**
వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీ లో దసరా పర్వదినం సందర్భంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ దుర్గాదేవి అమ్మవారి మండపంలో జరిగిన పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగరావు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు చేసి, అన్నదానం కార్యక్రమంలో పి ఎస్ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా పి ఎస్ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో , శాంతి సౌభాగ్యలతో జీవించాలని పీ ఎస్ సి చైర్మన్ గాంధీ ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగరావు, సంజీవ రెడ్డి, నాయి నేనీ చంద్రకాంత్ రావు, హరినాథ్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రమోహన్ సాగర్, అల్లం మహేష్,జితేందర్ చారీ, కుమార్ నాయక్, వరప్రసాద్ మరియు కాలనీ వాసులు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత అమ్మవారి

## కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేష్





**కూకట్ పల్లి అక్టోబర్ 8, ప్రజా స్వేచ్ఛ/**
దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి కూకట్ పల్లి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రకాష్, ఆధ్వర్యంలో కైతలాపూర్ లో ప్రత్యేకంగా దుర్గమ్మ అమ్మవారిని ఏర్పాటు చేశారు. ఇక్కడ సోమవారం రాత్రి జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, తూము వేణు, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా భవాని నవరాత్రులు

## ఉత్సవాలలో పాల్గొన్న జిల్లా గణేష్





**శేరిలింగంపల్లి అక్టోబర్ 8, ప్రభ:**
ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలో గల ఎన్ టి ఆర్ నగర్ లో జై మాత ది యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో నెలకొల్పిన దుర్గాభవని మాత మండపాన్ని జిల్లా గణేష్ దర్శించుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేవి నవరాత్రులలో భాగంగా ప్రతి రోజు ఒక విశిష్ట పూజాకార్యక్రమం లో మంగళవారం కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలతోపాటు భవాని దీక్ష తీసుకున్న యువకులు కూడ పెద్ద ఎత్తున పూజ కార్యక్రమంలో పాల్గొనడం చాల మంచి పరిణామం , ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన కాలనీ వాసులు ప్రత్యేకించి ధన్యవాదములు, దేవి నవరాత్రుల సందర్బంగా అమ్మవారి దివ్య ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండి సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.. ఈ కార్యక్రమంలో మండప కమిటీ సభ్యులు సందీప్, సాయి, నాగరాజు, సూరి, మహేష్, గణేష్ గౌడ్, లోకేష్ , రవి, అరుణ గౌడ్ తోపాటు మహిళాలి యువకులు , కాలనీ పెద్దలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మవారి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 8,ప్రభ:**
భగత్ సింగ్ నగర్ 128 డివిజన్ లో ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవాలలో భాగంగా మంగళవారం అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి విచ్చేసి ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొండల శ్రీనాథ్ రావు కుత్బుల్లాపూర్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, చింతల అశోక్, 128 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండరి,ఐ ఎన్ టి సి నాయకులు నాగరాజు, నారాయణరెడ్డి, వరదరాజ్, శేఖర్, లక్ష్మణ్, బాలు,బాలయ్య, పురుషోత్తం, ప్రేమ్ కుమార్, మహిళ నాయకులు శివకుమారి, కమల, మంజు, శారద, ఉమా మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎటపాక గ్రామం లో ఇంటింటి సర్వే






**ఎటపాక: అక్టోబర్ 8 ప్రజా స్వేచ్ఛ/**
డిప్యూటీ డి.యం.అండ్ యాచ్.ఓ డాక్టర్ పుల్లయ్య ఆదేశాల మేరకు నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష్ పర్యవేక్షణలో ఏటపాక గ్రామం లో ఇంటింటా ఫివరల్ సర్వే నిర్వహించారు.ఈ సర్వే లో భాగంలో గర్భవతులు, బాలింతలను, టీబి షుగర్ సంబంధించిన అన్ని రకాల జబ్బులు గురించి సర్వే చేయడం జరిగింది.దీనిలో భాగంగా సీజనల్ వ్యాధులు అయిన డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, టైపాడ్ ,పైలేరియా చికిల్ సెల్ ఎనీమియా వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో . ఏ ఎన్ ఎం లు పార్వతి తిరుపతమ్మ .CHO లలిత హెల్త్ అసిస్టెంట్లు గంగరాజు , ఆశ వర్కర్లు తదితరులు ఉన్నారు.

## మండలి చీఫ్ విప్ బాధ్యతలు స్వీకరిస్తున్న

## పట్నం మహేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు

-శేరి సతీష్ రెడ్డి




**కూకట్ పల్లి అక్టోబర్ 8, ప్రజా స్వేచ్ఛ/**
మండలి చీఫ్ విప్ బాధ్యతలు స్వీకరిస్తున్న పట్నం మహేందర్ రెడ్డి కి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మీడియా కు వివరాలు వెల్లడించారు. ఉదయము 11 గంటలకు కౌన్సిల్ హాల్ నందు 9 వ తేదీ బుధవారం ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మండలి చీఫ్ విప్ గా బాధ్యతలు స్వీకరించడం జరుగుతుంది అని తెలిపారు.అందరూ ఈ కార్యక్రమానికి విచ్చేయాలని ఆహ్వానం పలికారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా

## శ్రీ సాయి హిల్స్ లో అన్నదాన అన్న ప్రసాద మహొత్సవం.



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 8, ప్రజా స్వేచ్ఛ/**
దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గాజులరామారం డివిజన్ పరిధిలో ని మహాదేవపూర్ లోని శ్రీ సాయి హిల్స్ లో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారి మండపంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాదం కార్యక్రమం ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులుప్రతేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలనికోరుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏ వెంకటేష్,జి సంతోష్,వి మురళి,బి రాజు,పి మురళి కృష్ణా,వి వీరన్, కె నిరంజన్, గరదాసు అనిల్ కుమార్, కిరణ్ కుమార్, మొగిలి,శివ, తదితరులు పాల్గొన్నారు.



**కూకట్ పల్లి, అక్టోబర్ 8,( ప్రజా స్వేచ్ఛ/**
కూకట్ పల్లి రామాలయం నందు ఏర్పాటుచేసిన దుర్గామాత కి పూజలు చేసిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు

# గల్ఫ్ మృతుల ఎక్స్ గ్రేషియా చెల్లింపుకు

# రూ.10 కోట్ల 60 లక్షలు కేటాయింపు

- గల్ఫ్ జీవో ప్రతులను విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్
- రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా దేశ చరిత్రలోనే ప్రథమం

**ప్రజా స్వేచ్ఛ/**
గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు మార్గదర్శకాల జీవో ప్రతులను బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సచివాలయంలో టీపీసీసీ ఎన్నారై సెల్ నేతలు డా.బిఎం వినోద్ కుమార్,మంద భీంరెడ్డి, చెన్నమనేని శ్రీనివాస్ రావ్ లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్నారై అధికారి ఇ.చిట్టిబాబు ఉన్నారు.గల్ఫ్ మృతుల వారసులకు ఎక్స్ గ్రేషియా (మృతధన సహాయం) చెల్లింపుకు ప్రభుత్వం రూ.10 కోట్ల 60 లక్షలు కేటాయించిందని, జిల్లా కలెక్టర్ల ద్వారా చెల్లింపులు చేస్తామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ అంబాసిడర్ డా.బిఎం వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన గల్ఫ్ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేసిందని అన్నారు. మంత్రి పొన్నం చొరవ తీసుకొని గల్ఫ్ సంక్షేమ జీవోల విడుదలకు కృషి చేసినందుకు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

కృతజ్ఞతలు తెలిపారు.గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు ఏ రాష్ట్రంలో లేదని,ఇది దేశ చరిత్రలోనే ప్రథమం అని డా. వినోద్ అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 2023 డిసెంబర్ 7 తర్వాత మృతి చెందిన గల్ఫ్ కార్మికుల వారసులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రూ.5 లక్షల మృతధన సహాయం కోసం దరఖాస్తు చేరుకోవాలని టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి కోరారు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవడానికి కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి గల్ఫ్ సంఘాలు,గల్ఫ్ కార్మికులు, గల్ఫ్ జెఏసి పక్షాన భీంరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. టీపీసీసీ ఎన్నారై సెల్ బృందం సాధారణ పరిపాలన శాఖ (జిఏడి - ఎన్నారై) ప్రభుత్వ కార్యదర్శి యం. రఘునందన్ రావు,జిఏడి ఎన్నారై ప్రోటోకాల్ విభాగం జాయింట్ సెక్రెటరీ డా.ఎస్.హరీష్,ఎన్నారై అధికారులు బిబిఆర్ కార్తీక్,ఇ.చిట్టిబాబు,రూప లను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.అంతకు ముందు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కలిసి అభినందనలు తెలిపారు.

**-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి**

## ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకొని వ్యక్తి మృతి.



నేరేడుచర్ల ప్రజా స్వేచ్ఛ/ప్రతినిధి : ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకోని వ్యక్తి మృతి చెందిన ఘటన నేరేడుచర్ల పట్టణంలో చోటుచేసుకుంది. నేరేడుచర్ల మండల ఎస్సై రవీంద్ర నాయక్ తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల టౌన్ లోని చింతబండ కాలనీకి చెందినటువంటి ఎడ్ల సైదులు తండ్రి సత్తయ్య వయసు 44 సంవత్సరాలు కులం మాల వృత్తి కూలి అను అతను సోమవారం రాత్రి 7 గంటలకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఫ్యాన్ కు ఉరేసుకొని మృతి చెందినట్లు ఆయన తెలిపారు. అతను కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడం వలన మనస్తాపానికి గురై తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కి చీరతో ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకుని చనిపోయినాడు అని ఆయన తెలిపారు. మృతునికి ఒక కూతురు, ఒక కొడుకు కలరు. మృతుని భార్య జానకమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనదని నేరేడుచర్ల మండల ఎస్సై ఎ. రవీందర్ నాయక్ తెలిపారు.

## సౌండ్ బాక్సులు అందజేసిన మాజీ ఎంపీటీసీ మొగిలిపాక శ్రీలత రమేష్



వలిగొండ అక్టోబర్ 8 ప్రజా స్వేచ్ఛ/ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో ఎస్సీ కాలనీలో స్నేహ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎం.పి.టి.సి మొగిలి పాక శ్రీలత రమేష్ అడగ్గానే నేనున్నా అంటూ ప్రతి సంవత్సరం తన వంతు సాయం చేస్తూ ఈ సంవత్సరం కూడా మాకు తన వంతు సహాయంగా “”సౌండ్ బాక్సులు”” ఇప్పించడం జరిగింది.ఇందుకు గాను స్నేహ యూత్ తరపున మరియు ఎస్సీ కాలనీ తరపున వారి కుటుంబ సభ్యులకు దుర్గా దేవి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో స్నేహ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పుణ్యక్షేత్రాలు దర్శించుకున్న వలిగొండ మండలం జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి.



వలిగొండ అక్టోబర్ ప్రజా స్వేచ్ఛ/ యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల మాజీ జడ్పీటీసీ వాకిటి పద్మ ఆనంతరెడ్డి పుణ్యక్షేత్రాలు పూరిజగన్నాథ దేవాలయం. కాశి దేవాలయం అయోధ్య రామ మందిరం అలహాబాద్ లో త్రివేణి సంగమం పుణ్యక్షేత్రాలల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి దైవదర్శనం చేసుకున్నారు . . బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి వలిగొండ మండల కేంద్రంలో శాలువాతో సన్మానం చేసి లడ్డు ప్రసాదం అందజేసినారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి. అరూరు గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ .బత్తిని సహదేవు. తుమ్మల శ్రీనివాస్. . పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి చీరలు పంపిణీ చేసిన రవీంద్ర రమ్యశ్రీ దంపతులు



వలిగొండ అక్టోబర్ 08 ప్రజా స్వేచ్ఛ/ పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఐటి పాముల రవీంద్ర రమ్యశ్రీ దంపతులు గ్రామపంచాయతీ సిబ్బందికి మరియు పేద మహిళలకు 27వేల విలువచేసే చీరలను మంగళవారం పంపిణీ చేశారు అంతేకాకుండా దసరా పండుగ కానుకగా 10000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు

# కామ్రేడ్ రాయ బండి అమృతమ్మకు జోహార్లు



ఎల్బీనగర్ అక్టోబర్ 8/ ప్రజా స్వేచ్ఛ/ కామ్రేడ్ రాయ బండి అమృతమ్మ 71సం: నిన్న రాత్రి 11 గంటలకు ఎన్టీఆర్ నగర్ తన నివాసంలో తుదిశ్వాస విడిచారు ఆ నాయకురాలు చౌటుప్పల్ మండలం నల్గొండ జిల్లా వాస్తవ్యురాలు ఎన్నో ఉద్యమాల పోరాటాలు తన పాటతో ఎంతోమందిని ఆకర్షించగలిగిన నాయకురాలు రామన్నపేట మహిళ డివిజన్ సెక్రెటరీగా అక్షరాస్యత ఉద్యమం చదువు వెలుగు కార్యక్రమంలో ముందుండి విజయవంతంగా పనిచేశారు.. హైదరాబాదుకు వలస వచ్చి ఎల్బీనగర్ జోన్ సౌత్ జిల్లాలో ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొని పాటలతో ప్రజల్ని సభ్యులను ఉత్సాహపరిచేవారు.. ఆ నాయకురాలు నిబద్ధతను గుర్తించి సరూర్నగర్ సర్కిల్ పార్టీ మొదటి మహాసభ జెండా ఆవిష్కరణ చేయించి ఆ మహాసభ ను నిర్వహించుకోవడం జరిగింది తుదిశాస వరకు ఎర్రజెండా బిడ్డగా సభ్యురాలుగా కొనసాగారని సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చంద్రమోహన్ హాజరై కామ్రేడ్ భౌతిక కాయానికి ఎర్రజెండ కప్పి పూలమాలలు వేసి జోహార్లు నివాళులు సమర్పించడం నాయకునితోపాటు జిల్లా కమిటీ సభ్యులు కీసర నర్సిరెడ్డి. సరూర్నగర్ సర్కిల్ కార్యదర్శి సిహెచ్ వెంకన్న .సభ్యులు ఎం వీరయ్య. గంధం మనోహర్. కట్ట శ్రీను. ఎం గోపీనాయక్. మల్లెపాక వీరయ్య. ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య. హయత్ నగర్ సర్కిల్ మహిళా నాయకురాలు సంధ్య. యం పద్మ. జంగయ్య. రామాచారి. కనకయ్య. తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతి మరియు జోహార్లు నివాళులు సమర్పించడం జరిగింది...

## జిల్లాలోని వికలాంగులకు అక్టోబర్ మాసమునకు సంబంధించి సదరం క్యాంపులు

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ అక్టోబర్ 8: ప్రజా స్వేచ్ఛ/ తాండూరు ప్రభుత్వ హాస్పిటల్ నందు అక్టోబర్ 10న శారీరక అంగవైకల్యం గల ( OH ) 60 మందికి, 14 న బుద్ధి మాంద్యం గల ( MR &MI ) 50 మందికి, 24 న శారీరక అంగవైకల్యం గల 60 మందికి, 28 న బుద్ధి మాంద్యం గల ( ఎం ఆర్ - ఎమ్ఐ) 50 మందికి, 30 న వినికిడి లోపం గల ( HI ) 60 మందికి క్యాంపులు నిర్వహించి పరీక్షలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా వికారాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు అక్టోబర్ 10 న శారీరక అంగవైకల్యం గల (ఓహెచ్) 60 మందికి, 18న చూపులేని ( VI ) 50 మందికి, న బుద్ధి మాంద్యం గల (ఎంఆర్ - ఎంఐ) 50 మందికి, 29 న శారీరక అంగవైకల్యం గల (ఓహెచ్) 60 మందికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇదివరకు సదరం సర్టిఫికెట్ పొంది సర్టి ఫికేట్ కాల పరిమితి అయి పోయిన వారితో పాటు కొత్తగా స్లాట్ బుక్ చేసు కొన్న వారితో సహా 500 మందికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.

## పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా కోట ప్రదీప్ కన్నా



రాజపేట అక్టోబర్ 8: ప్రజా స్వేచ్ఛ/ పంచాయతీరాజ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కోట ప్రదీప్ కన్నా ఎన్నికైనారు. రాజపేట మండలం బేగంపేట జిల్లా పరిషత్ హై స్కూల్ లో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ప్రదీప్ కన్నా పి ఆర్ టి యు టి ఎస్ లో క్రియాశీలకంగా పాల్గొంటున్నారు. పి ఆర్ టి యు టి ఎస్ 35 వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో మన రాజపేట మండలానికి చెందిన యం.శశికుమార్, జిహెచ్ఎస్ జడ్పీహెచ్ఎస్ పారుపల్లి, యం.శ్రీనివాసరెడ్డి, నెమిల, బి.పరమేష్, కె.ప్రదీప్ కన్నా బేగంపేట రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా వారిని జిల్లా అధ్యక్షులు కుంట్ల అమరేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూధన్ మండల అధ్యక్షులు సంపతి సుబ్బరాజు, ప్రధాన కార్యదర్శి గౌటె బాలరాజు, పి ఆర్ టి యు టి ఎస్, రాజపేట మండల శాఖ కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలియ చేశారు.

## మార్షల్ ఆర్ట్స్ లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన గాంధీ స్కూల్ విద్యార్థినిలు

### -అభినందించిన జిల్లా ఎస్పీ



షాద్నగర్ అక్టోబర్ 8: ప్రజా స్వేచ్ఛ/ షాద్నగర్‌లోని గ్రీన్‌పార్కు ఫంక్షన్‌హాల్లో ఈగల్ కుంగ్- ఫూ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్-2024 పోటీల్లో కొడంగల్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ విద్యార్థినులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయం లో విద్యార్థినులను అభినందిచడం జరిగింది.

## తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో బతుకమ్మ వేడుకలు





హైదరాబాద్ అక్టోబర్ 8/ ప్రజా స్వేచ్ఛ/ తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలిలో తెలంగాణ సంప్రదాయ పండుగ బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో డా. DCL నీలమ్మ, JCL సునీత , JCL శ్యామ్ సుందర్ , మరియు JCL చంద్రశేఖర్ .తో పాటు కార్మిక అదనపు కమీషనర్ E . గంగాధర్ . అందరి ఆశీస్సులు కోరుతూ ఉదయం పూజా కార్యక్రమాలతో వేడుకలు ప్రారంభమయ్యాయి. సాయంత్రం బతుకమ్మ నృత్యం జరిగింది, అక్కడ అందరూ కలిసి అందమైన పూలమాలలతో సత్కరించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పేందుకు ప్రజలను ఏకతాటిపైకి తెచ్చిన ఈ కార్యక్రమం సంతోషకరమైన సందర్భం. BOC బోర్డు ఈ ప్రత్యేక వేడుకను నిర్వహించడం మరియు సిబ్బందిలో రాష్ట్ర గొప్ప వారసత్వాన్ని ప్రచారం చేయడం గర్వంగా ఉంది.

## మదర్ డైరీ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి



ఆలేరు అక్టోబర్ 8: ప్రజా స్వేచ్ఛ/ నల్లగొండ -రంగారెడ్డి మదర్ డైరీ చైర్మన్ గా గుడిపాటి మధుసూదన్ రెడ్డిని శాలువాతో సన్మానం చేసి పూల బొక్కె ను అందజేశారు. డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.

## శ్రీ దుర్గాదేవి అమ్మవారి మండపంలో పూజ



శేరిలింగంపల్లి అక్టోబర్ 8 ప్రజా స్వేచ్ఛ/ హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని అంబేడ్కర్ నగర్ కాలనీ లో దసరా పర్వదినం సందర్భంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ దుర్గాదేవి అమ్మవారి మండపంలో జరిగిన పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు చేసి, అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా PAC చైర్మన్ గాంధీ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో , శాంతి సౌభాగ్యలతో జీవించాలని PAC చైర్మన్ గాంధీ ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో బాలింగ్ గౌతమ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్ మరియు కాలనీ వాసులు ,భక్తులు తదితరులు పాల్గొన్నాం




Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492